సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అన్నమయ్య
గురువారం | 7 ఆగష్టు 2025
పేజీలు 8





# టిడిపి గెలుపు ఒంటిమిట్ట అభివృద్ధికి మలుపు





-రాచపల్లిలో జోరుగా కూటమి నాయకుల ప్రచారం

- ఒంటిమిట్టలో పసుపు దళం ప్రచార హోరు

- గ్రామాల్లో సుడిగాలి ప్రచారం

-బ్రహ్మరథం పడుతున్న ప్రజలు,,,

-హాజరైన కూటమి నాయకులు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి తరుపున నాయకుల ప్రచారం హోరెత్తుతోంది. బుధవారం రాచపల్లి గ్రామంలో పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో జనసేన పార్లమెంట్ నాయకులు యల్లటూరి శ్రీనివాస రాజు మరియు కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందిస్తున్న పథకాలు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే తెలుగుదేశం అభ్యర్థి గెలుపుతో ఒంటిమిట్ట అభివృద్ధికి ముందడుగు పడుతుందని, ఒక గెలుపు మండల రూపురేఖలే మార్చే అభివృద్ధికి మలుపు అవుతుందని వారు ప్రజలకు వివరించారు.

### ఒంటిమిట్ట అభివృద్ధికి ప్రజల ఓటే కీలకం

టిడిపి గెలుపు ఒంటిమిట్ట అభివృద్ధికి మలుపు అని, ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చేతకాని వారికి ఓటు వేసి అందలమెక్కించారని అయినా అభివృద్ధి జరగలేదని, ఆంధ్ర భద్రాద్రిగా ఒంటిమిట్టను ప్రకటించిన టిడిపికి ఒంటిమిట్ట అభివృద్ధిపై ప్రత్యేకశ్రద్ధ ఉందని, మిగతా 2లో









# నోట్లో నోట్ల కట్టలు

◆ చెరువు కబ్జాదారులతో కుమ్మక్కై నోరుమెదపని రెవెన్యూ అధికారులు

◆ తాళ్లపాక చెరువులో రోడ్డు తొలగింపు అటకెక్కినట్లేనా?

◆ లైన్ క్లియరుగా ఉన్నా లేశ మాత్రంగానైనా తొలగించని వైనం

◆ రోడ్డు తొలగించడం నోటీసులిచ్చినంత సులభమా అంటున్న యూనివర్సిటీ యాజమాన్యం

◆ అధికారులు తోక ముడిచేశారని హేళన చేస్తున్న అనుచరులు

◆ నిన్నగాక మొన్న యూనివర్సిటీ భవనాలు చెరువులో ఉన్నాయని నిర్ధారణ

◆ రోడ్డునే టచ్ చేయలేనోళ్లకు కాలేజీని కొట్టేసేంత సీనుందా అంటున్న చెరువు కబ్జాదారులు



# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడి

- హార్సిలీహిల్స్ నందు పలు సుందరీకరణ పనులు ప్రారంభం

- ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరిక

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆంధ్ర ఊటీ,పేదల ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్సిలీహిల్స్ నందు పలు సుందరీకరణ పనులను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.బుధవారం బి.కొత్తకోట పరిధిలోని ఆంధ్ర ఊటీగా పిలువబడి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ లో పలు సుందరీకరణ పనులలో భాగంగా వెల్కమ్ టు హార్సిలీ హిల్స్ బోర్డును,హరిత హెూటల్ ఎదురుగా ఉన్నటువంటి కూడలిలో వాటర్ ఫౌంటెన్ ను,రెవెన్యూ శాఖ సహకారంతో హెూటల్ బ్రీజోరా కలెక్టర్ ప్రారంభోత్సవం చేసి వినాయక స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ లోని ప్రధాన కూడళ్లలోని పలు సుందరీకరణ చేసిన పనులను పరిశీలించారు.హార్సిలీహిల్స్ లో పర్యాటకులను ఆకర్షించేందుకు వివిధరకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు.హార్సిలీహిల్స్ మిగతా 2లో



# నోట్లో నోట్ల కట్టలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తాళ్లపాక చెరువులో రోడ్డు తొలగించాలని తహసీల్దారు ఒకటో నోటీసిచ్చి ఏడు నెలలు, రెండో నోటీసిచ్చి ఆరు నెలలు, యూనివర్సిటీ యాజమాన్యం తెచ్చుకున్న హైకోర్టు స్టే గడువు ముగిసి 5 నెలలు, హైకోర్టులో వాళ్లు కేసు విత్ డ్రా చేసుకుని 4 నెలలు దాటిపోయింది. అయినప్పటికీ రోడ్డు అలాగే ఉంది. విచిత్రం ఏమిటంటే మొదట్లో రోడ్డు తొలగించడానికి అంతగా పట్టుబట్టిన రెవెన్యూ అధికారులు ఆ తర్వాత దాన్ని కాపాడటానికి ప్రయత్నిస్తున్నారు. ఇది చూసి తాళ్లపాక చెరువును కబ్జా చేసిన చోటామోటాగాళ్లు, వాళ్ల బంట్రోతులు " మావోళ్లు రోడ్డు పొడవునా నోట్ల కట్టలు పరిచి లంచం కింద ఏరుకోమని చెప్పగల కెపాసిటీ ఉండేవోళ్లు! ఎంతమంది కలిసొచ్చినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకమై వచ్చినా రోడ్డు కాదు కదా.. సిమెంట్ పెళ్ల కూడా పీకలేరు " అంటూ కారుకూతలు కూస్తున్నారు.

రాజంపేట శివార్లలోని బోయినపల్లి వద్ద తాళ్లపాక చెరువులో ఉన్న యూనివర్సిటీకి వేసిన ఫోర్‌లేన్ సిమెంట్ రోడ్డు తొలగించాలని తహసీల్దారు గత ఏడాది డిసెంబర్ 23న మొదటి నోటీసు, ఈ ఏడాది జనవరి 21న రెండో నోటీసు ఇచ్చారు. మొదటి దాంట్లో వివరణ అడిగారు. రెండో దాంట్లో ఆర్డర్ వేశారు. ఇంత స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా కబ్జాదారులు గానీ, వీఆర్వో, ఆర్ఐ గానీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. నోట్ల కోసమే నోటీసులిచ్చారని, నోట్ల కట్టలు ముట్టాక నోరు మూసుకున్నారని రెవెన్యూ కార్యాలయాలతో సహా రాజంపేట మొత్తం కోడై కూస్తోంది. యూనివర్సిటీ యాజమాన్యం, అనుయాయులు ఆ సబ్జెక్టును తెరపైకి తెచ్చి చెరువులో కాలేజీ భవనాలు ఉంటే మాత్రం ఏం చేస్తారనే ధోరణిలో సానుకూల ప్రచారం మొదలెట్టారు.

**ఇప్పుడే ఎందుకు?**

అధికారులు, కబ్జాదారులు కుమ్మక్కై రోడ్డు సంగతి అటకెక్కించి చాలాకాలం అయినప్పటికీ వారు ఇప్పుడు బీరాలు పలకడం వెనుక కారణం ఏంటంటే... మొన్నగాక ఆ మొన్న అంటే సోమవారం "ఏ ఒక్కటీ ఉండదు" అన్న శీర్షికన "నేటి దినపత్రిక సూర్య"లో ప్రచురితమైన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు తాళ్లపాక చెరువులో కట్టిన అక్రమ నిర్మాణాలను పరిశీలించి నోటీసులిచ్చారు. ఈ సందర్భంగా చెరువులో కొంత భాగం సర్వేచేశారు. అన్నమాచార్య యూనివర్సిటీ భవనాల్లో కొన్ని చెరువులో ఉన్నట్లు తేల్చారు. ఆ మేరకు ప్రభుత్వానికి నివేదిక కూడా పంపినట్లు సమాచారం. ఈ సంఘటన కబ్జాదారులందరిలోనూ కాస్త గుబులు పుట్టించింది. దాన్ని కప్పి పెట్టుకోవడానికి వాళ్లు "మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడండి" అన్న చందాన రోడ్డు సంగతి మాట్లాడు తున్నారు.

**రోడ్డు తొలగింపు ఏమైంది?**

తాళ్లపాక చెరువు కబ్జాల విషయంలో ప్రజల ఫిర్యాదులు, పత్రికల కథనాల నేపథ్యంలో స్పందించిన తహసీల్దారు రెవెన్యూ రికార్డులు పరిశీలించి, సర్వే చేయించి నేషనల్ హైవే నుంచి యూనివర్శిటీకి ఉన్న రోడ్డు చెరువులో ఉందంటూ నోటీసు ఇచ్చారు. దానికి యూనివర్సిటీ యాజమాన్యం కాకమ్మ కథలు చెబుతూ ఇచ్చిన సమాధానానికి వాళ్లు సంతృప్తి చెందలేదు. ఆ రోడ్డును తొలగించాలని వీఆర్వోను, ఆర్.ఐ.ను ఆదేశిస్తూ తహసీల్దారు మరో నోటీసు ఇచ్చారు. అందుకు అవసరమైన పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. దీంతో యూనివర్సిటీ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించి నెలరోజుల పాటు స్టే తెచ్చుకుంది. దానికోసం హైకోర్టుకు లేనిపోని అసత్యాలు జత చేసింది. దీని ఫలితం ఎంత దారుణంగా ఉంటుందో అధికారులు వివరించడంతో కేసును ఉపసంహరించుకుంది. అయినప్పటికీ అధికారులు రోడ్డును తొలగించే ఆలోచన చేయలేదు. పైగా కాపాడే ప్రయత్నం చేశారు. ఆ రోడ్డు బోయినపల్లి వాసులు స్మశానానికి వెళ్లడానికని చెప్పుకొచ్చారు. అలాంటప్పుడు మీది కాని రోడ్డుకు మీకు నోటీసులు ఇచ్చామని, మీ యూనివర్సిటీకి చెడ్డ పేరు వచ్చేలా తప్పుడు నోటీసు పంపినందుకు చింతిస్తున్నామని దాని యాజమాన్యానికి అధికారులు లిఖితపూర్వక క్షమాపణ చెప్పాలి కదా! ఇక యూనివర్సిటీ వాళ్ల విషయానికొస్తే మాకు సంబంధం లేని రోడ్డుకు నోటీసులు ఇచ్చి మా పరువు తీశారని కదా కోర్టుకు పోవాల్సింది! స్టే తెచ్చుకోవడానికి హైకోర్టుకు తప్పుడు పత్రాలన్నీ సమర్పించి కేసు వెనక్కు తీసుకోవాల్సిన దుస్థితిని ఎదుర్కోవడం ఎందుకు?

**ఇంతకీ చెరువులో రోడ్డు ఉండొచ్చా?**

చెరువులో వంద దారులు(కాలిబాటలు) ఉండొచ్చుగానీ చెరువు స్వరూపాన్ని దెబ్బతీసేలా ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లు వేయకూడదు. ఈ రోడ్డు విషయానికొస్తే ఇది చెరువును రెండుగా చీలుస్తూ కట్టకట్టినట్లు వేసిన నాలుగు లేన్ల సిమెంట్ రోడ్డు. ఏ దృక్పథంతో చూసినా ఇది సమర్థనీయం కాదు. దీన్ని సమర్థించడం అంటే చట్టం తెలీనట్టు లెక్క. చట్టంతెలిదని చెప్పిన సామాన్య పౌరుడిని సైతం కోర్టులు ఉపేక్షించవు. ఎందుకంటే పౌరులందరికీ చట్టం తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. అలాంటిది న్యాయమూర్తుల హోదా కలిగిన రెవెన్యూ అధికారులు చట్టం తెలీదని చెప్పడానికి ఆస్కారమే లేదు. అయినా సమర్థిస్తున్నారంటే ఒకటే కారణం చట్టమంటే లెక్క లేకపోవడం. అదెలా ఉంటుందంటే " ఫిర్యాదు చేస్తే పై అధికారులను కొనేస్తాం, కేసు పెడితే అవతలి లాయరును కొనేస్తాం ". అనుకునేంతగా ఉంటుంది. ఈ ఫార్ములా సక్సెస్ రేటు 75 శాతానికి పైగా ఉంది. (కలియుగంలో అధర్మం 3 పాదాలతో(75%) నడుస్తుందని శ్రీకృష్ణ భగవానుడు చెప్పాడు కదా) సక్సెస్ రేటు ఏది ఎక్కువగా ఉంటే అదే ఫార్ములా అవుతుంది కాబట్టి ప్రలోభాలకు లొంగే వారు, ఒత్తిళ్లకు తలొగ్గేవారు, అవినీతి అక్రమాలకు పాల్పడేవారు ఇదే పద్ధతిలో దూసుకెళ్తున్నారు. అలాంటోళ్లలో కొందరి కర్మ కాలినపుడు 20 శాతం లోపు సక్సెస్ రేటున్న ఫార్ములాను నమ్ముకున్న పై అధికారులో, న్యాయవాదులో తగుల్తారు. అప్పుడు ఏదోక రూపంలో వాళ్ల పాపకార్యాల ఫలితం అనుభవిస్తారు. చెరువులో రోడ్డు తొలగించని నేరానికి ఎవరు ఎలాంటి శిక్షలకు అర్హులో చూద్దాం.

**ఆక్రమణదారులపై చర్యలు**

ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ – 1905లోని సెక్షన్ 6, 7 ప్రకారం ఆక్రమణదారులపై జరిమానా విధించవచ్చు. నోటీసు ఇచ్చిన తర్వాత కూడా రోడ్డును తొలగించలేదు కాబట్టి ప్రభుత్వం స్వయంగా ఆక్రమణను తొలగించి, అందుకు అయిన ఖర్చులను వారి నుంచి వసూలు చేయవచ్చు. ఒకవేళ ఆక్రమణ తీవ్రమైనది అయితే, ఆక్రమణదారుడిని అరెస్టు చేసే అధికారం కూడా ఉంటుంది.

**తొలగింపు భారం వీఆర్వో, ఆర్.ఐ.లదే?**

తహసీల్దారు నోటీసుల ద్వారా చెరువు భూమిని ఖాళీ చేయించే ఆదేశాలు పొందిన రెవెన్యూ ఇన్‌స్పెక్టరు, వీఆర్ఓ ఆ పనిలో విఫలమైతే శాఖాపరమైన చర్యలు ఉంటాయి. ఈ చర్యల్లో భాగంగా విచారణ, సస్పెన్షన్, ఇంకా ఇతర క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఆస్తులను రక్షించడం వీరి ప్రాథమిక బాధ్యత కాబట్టి ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**పర్యవేక్షించడం తహసీల్దారు బాధ్యత**

నోటీసు ఇచ్చిన తహసీల్దారు దాని అమలును పర్యవేక్షించడంలో విఫలమైతే అది విధి నిర్వహణలో వైఫల్యం కిందకు వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్, 1905లోని సెక్షన్ 7, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ – 1964 ప్రకారం తహసీల్దారుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవచ్చు. అంతేకాకుండా, ఆక్రమణపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగితే, కేవలం తహసీల్దారే కాకుండా, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న ఉన్నతాధికారులు కూడా నిర్లక్ష్యానికి బాధ్యత వహించాల్సి వస్తుంది.

**చెరువులో రోడ్డు వేస్తే...**

వాల్టా చట్టం ప్రకారం జల వనరులు, భూమి, చెట్లను రక్షించడం ప్రభుత్వ బాధ్యత. చెరువులో రోడ్డు వేయడం ఈ చట్టాన్ని ఉల్లంఘించడమే. ఈ చట్టం ప్రకారం, జలవనరుల శాఖ, రెవెన్యూ శాఖలు చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్తే ఆయన నేరుగా చర్యలు తీసుకునే అధికారం ఉంటుంది.

చెరువు భూమి ప్రభుత్వ ఆస్తి కాబట్టి అందులో రోడ్డు వేయడం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ – 1905 కిందకు వస్తుంది. ఈ చట్టం ప్రకారం ఆక్రమణదారులపై చర్యలు తీసుకునే అధికారం తహసీల్దారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మరియు జిల్లా కలెక్టరుకు ఉంటుంది.

చెరువులు పర్యావరణ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం కాబట్టి వాటిని దెబ్బతీసే ఏ చర్య అయినా పర్యావరణ సంరక్షణ చట్టం – 1986 కింద నేరం అవుతుంది.

చెరువును దెబ్బతీసేలా రోడ్డు వేస్తే ఐపీసీ 431, 432 సెక్షన్ల కింద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.





# టిడిపి గెలుపు ఒంటిమిట్ట అభివృద్ధికి మలుపు

**(మొదటి పేజీ తరువాయి)**ముంపు ప్రాంతాల అభివృద్ధితోపాటు, సోమశిల బ్యాక్ వాటర్ ను ఒంటిమిట్ట చెరువులోకి తెప్పించిన ఘనత టిడిపికే చెందిందని, ఎంతో పవిత్రమైన ఒంటిమిట్ట మండలం అభివృద్ధి చెందాలంటే టిడిపి కి ఓటు వేసి గెలిపించాలని, మీ ఓటు వృధా కాకుండా అభివృద్ధి చేసి చూపించి తిరిగి మళ్లీ ఎన్నికల్లో ఓటు అడుగుతామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అన్ని కులాలు అన్ని వర్గాలను అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని, అలాగే ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన పవిత్రమైన కోదండరాముని సన్నిధిలో ఉన్న ప్రజల ఉన్నతకి, ప్రాంత అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉందని, టిడిపికి ఓటు వేస్తే మీ నమ్మకాన్ని నిలబెట్టుకుని మాట నిలబెట్టుకొని అభివృద్ధి చేస్తామని, యువకుడైన ముద్దుకృష్ణారెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఆయన తెలియజేశారు.



**నేడు మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు రాక**

ఒంటిమిట్ట ఉప ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరఫున ప్రచారం చేసేందుకు గురువారం నాడు ఒంటిమిట్ట మండలంలో మంత్రులు , ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ప్రచారానికి రానున్నారు. ఇప్పటికే వివిధ పంచాయతీలలో ప్రచారం రూపండకోవడంతో రాబోవు నాలుగు రోజులు అగ్ర నాయకులతో టిడిపి ప్రచారం ఉండబోతుందని, కూటమి నాయకులకు కూడా పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉందని టిడిపి వర్గాలు తెలియజేశాయి.

# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**(మొదటి పేజీ తరువాయి)**పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులకు సంబంధించి ఏజెన్సీల ద్వారా కొత్తగా పారిశుధ్య కార్మికులను త్వరలో ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీ గార్డులను నియమించడం జరుగుతుందని,అలాగే పర్యాటక కేంద్రం నందు మద్యం,మత్తు పదార్థాలు సేవించి,ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పర్యాటకులకు ఇబ్బందులు కలగచేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పర్యాటకులకు భద్రత కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు.ఈ పర్యటనలో గాలిబండ వద్ద ఏర్పాటు చేసిన ఐ లవ్ యు హార్సిలీహిల్స్ బోర్డు ఏర్పాటును,హార్సిలీహిల్స్ నందు ఏర్పాటు చేసిన స్తూపాన్ని ఆధునీకరణ పనులను,జిడ్డు కృష్ణమూర్తి కూడలి,వివేకానంద విగ్రహాలకు ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను పరిశీలించారు. అనంతరం అధికారులకు పర్యాటకులను ఆకర్షించేందుకు,పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరుతోపాటు తహసిల్దార్ బావా జాన్,ఎంపీడీవో కృష్ణవేణి,సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SAYED HAMJA, FATHER SAYED ABDUL REHMAN, MATHER SAYED CHAN BEGUM (OLD NAMES), R/O. H.NO. 1/101, OBILI (V),(P), PENAGALUR (M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY AS SHAIK HAMJA AND MY FATHER NAME AS SHAIK ABDUL REHMAN, MY MOTHER NAME AS SHAIK CHAN BEGUM (NEW NAMES)

# నాన్నా క్షమించండి...చదవలేక పోతున్నా



### – అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా – ఉరి వేసుకుని బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్:** నాన్నా.. అక్క..నన్ను క్షమించండి.మీరు అనుకున్నంత స్థాయిలో చదవలేకపోతున్నా అందుకే అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా అంటూ బిటెక్ విద్యార్థిని సూసైడ్ నోటు రాసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఈ సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో వెలుగు చూసింది.కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు మదనపల్లె రామారావు కాలనీకి చెందిన సుధాకర్ రెడ్డి,సుగుణ దంపతులకు ముగ్గురు కుమార్తెలు అశ్విని,ప్రసన్న,రెడ్డి శ్రావణిలు ఉన్నారు.సుగుణ మూడేళ్ల క్రితం చనిపోవడంతో తండ్రి సుధాకర్ రెడ్డి అన్నీ తానై చేనేత మగ్గాల పనిచేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నాడు.ఈ క్రమంలో పెద్ద కుమార్తె అశ్వినికి వివాహం చేశాడు.రెండవ కుమార్తె ప్రసన్న డిగ్రీ వరకు చదివి ఇంటి పట్టునే ఉంటోంది.మూడో కుమార్తె రెడ్డి శ్రావణి (19) పులివెందుల జెఎన్టీయూ కళాశాలలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది.కాగా శ్రావణిని పండుగ కోసం సుధాకర్ రెడ్డి మూడు రోజుల క్రితం కళాశాల వెళ్లి ఇంటికి తీసుకొచ్చాడు.ఈ క్రమంలో చదువు ఒత్తిడిని భరించలేని రెడ్డి శ్రావణి తనపై నాన్న,అక్క పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేస్తానేమోనని తనలో తానే కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడింది.ఈ మేరకు సూసైడ్ నోట్ రాసి 4వ తేదీ రాత్రి ఓసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి విరమించుకుంది.అయినా తనలో చనిపోవాలని ఆలోచన పెరిగిపోవడంతో 5వ తేదీ మంగళవారం అర్ధరాత్రి నాన్న,అక్క గాఢ నిద్రలో ఉన్న సమయంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేదుకుంది.ఉదయాన్నే నిద్ర లేచిన తండ్రి సుధాకర్ రెడ్డి కుమార్తె ఉరికి వేలాడుతుండటాన్ని చూసి కుప్పకూలిపోయాడు.గట్టిగా కేకలు వేస్తూ,మరో కుమార్తె ప్రసన్నతో కలిసి ఆర్తనాదాలు చేశారు.స్థానికులు గుమికూడి ఎంతపని చేశావు శ్రావణి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతురాలు రాసిన సూసైడ్ నోట్ ను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరు నెలలు తిరగకముందే బదిలీ అయినా, పట్టణ, మన్నూరు సిఐలు





**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణ సీఐ పి. రాజా కొండాపురం కు బదిలీ అయ్యారు. అదే విధంగా కడప వి ఆర్‌లో ఉన్నటువంటి డి.నాగార్జున ను రాజంపేట సీఐగా బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రాజంపేట పట్టణ సీఐగా పి.రాజా ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీ బాధ్యతలు చేపట్టారు. కచ్చితంగా ఆరు నెలలు రాజంపేట సీఐగా పనిచేసి ప్రస్తుతం బదిలీ అయ్యారు. అదేవిధంగా మన్నూరు సిఐ కుళయప్ప కూడా బదిలీ అయ్యారు. ఈయన మూడు నెలలు కిందట మన్నూరు సిఐ గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం మూడు నెలలు తిరగకముందే ఈయనను రాయచోటి ట్రాఫిక్ కు బదిలీ చేసి వాయల్పాడు సిఐగా ఉన్నటువంటి జే.ప్రసాద్ బాబును మన్నూరు సిఐ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా కర్నూలు డిఐజి రేంజ్ పరిధిలో మొత్తం 36 మంది సీఐలను బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# బీమాతో మీ కుటుంబానికి ధీమా

### ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** బీమాతో ప్రతి కుటుంబము దీమాగా ఉండవచ్చుని ప్రతి ఒక్కరూ భీమా చేసుకోవాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం శెట్టిపల్లి కస్పాలో బీమా పథకాలపై ప్రజల కొరకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన యోజన బీమా పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల లోపు వారు సంవత్సరానికి 436 రూపాయలు ప్రీమియం చెల్లించి బీమా పొందవచ్చు అన్నారు. ప్రధానమంత్రి సురక్ష జీవన యోజన పథకం 18 నుండి 70 సంవత్సరాల వయస్సు వారు ఏడాదికి ?20 రూపాయలు బీమా సొమ్ము చెల్లించి ఈ బీమాను పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు ప్రమాద బీమా చేసి చని పోతే సాధారణ మరణానికి లక్ష రూపాయలు బీమా పొందవచ్చు అన్నారు. ప్రమాద మరణాలపై రెండు లక్షల రూపాయలు బీమా పొందవ చ్చునారు. ఆపద సమయంలో కుటుంబానికి బీమా రుణం ఆసరాగా మారుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బీమా తప్పనిసరిగా చేయిం చుకోవాలని ఎస్‌హెచ్‌జి మహిళలకు తెలియ జేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే తమ శాఖల ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ శెట్టిపల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ అరుణ కుమారి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎస్ హెచ్ సి సభ్యులు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



# జడ్పిటిసి అభ్యర్థి కోనేటి హరికి, జనసేనకు సంబంధం లేదు

### అతికారి దినేష్



**రాజంపేట అర్బన్ ,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా కూటమి ధర్మాన్ని పాటిస్తూ జనసేన పార్టీ ఎన్నికల బరిలో లేనట్టుగా అధికారికంగా ప్రకటించడం జరిగిందని, కానీ కోనేటి హరి రాయల్ అనే వ్యక్తి పార్టీ నియమాలను, నిబంధనలను అతిక్రమిస్తూ తాను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శినని, రాజంపేట ఇన్చార్జినంటూ తనకు తానుగా ప్రకటించుకుని పార్టీ మద్దతుదారుడిగా చెప్పుకుంటూ జడ్పిటిసి కి నామినేషన్ వేశాడని, అతనికి జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరి రాయల్ ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీకి సంబంధించిన జెండాలు, గుర్తులు, ఫ్లెక్సీలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోలు గాని వినియోగించినట్లయితే అతని మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం

### – ఏపీజీఏ రాజంపేట అధ్యక్ష కార్యదర్శిలు సిద్ధరామయ్య, రాజశేఖర్



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండవ రోజైన బుధవారం తహసీల్దారు కార్యాలయము అన్నమయ్య జిల్లా ఆవరణంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షా కార్యదర్శి లు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగుల బకాయిలు పరిష్కరించాలని సమస్యల తోరణం తో ధర్నాలకు వెళితే ఉద్యోగులను దేశద్రోహుల భావించి మన రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ను అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. అందుకని జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వలన ఇటు ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్యోగుల కల అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అభిప్రాయమని పేర్కొన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికా రులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకం తో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వంఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదుసంవత్సరాలకాలంలోరిటైర్డ్అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలనుప్రభుత్వంగుర్తించి సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగురుప్రసాద్ ప్రభుత్వానికి విన్నవించారు. కార్యక్రమంలో కోశాధికారిసాధక్ ఐసిడిఎస్, ఖజానా, ఆర్అండ్ బి కమర్షియల్ టాక్స్, బీసీ వెల్ఫేర్, మినిస్టర్ అసోసియేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లి పాలు తప్పనిసరి...

### తహసీల్దార్ ప్రదీప్



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలకేంద్రంలోని రామాపురం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు మండల తహసీల్దార్ ప్రదీప్ మరియు బీ కొత్తకోట ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యమ్మ,సూపర్‌వైజర్ ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టుతెలిపారు.తల్లిపాలుబిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం అని బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని సూపర్వైజర్ తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు.తల్లిపాలుబిడ్డశరీరానికి,మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు.తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోవిఆర్వో,అంగన్‌వాడీకార్యకర్తలు చాంద్బి,భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, రమిజా, అమరావతి,రమాదేవి,లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

# 10న శ్రీ ముత్తు మారమ్మ జాతర

▪ కోర్కెలు తీర్చే కల్పవల్లి అమ్మ వారు ▪ గ్రామ దేవతగా కొలువై ప్రజలు పూజలు అందుకుంటున్న అమ్మ



**నందలూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీలో గల అరవపల్లి గ్రామం నందు వెలసిన శ్రీ ముత్తు మారమ్మ జాతర ఈ నెల 9న అమ్మవారి ఊరేగింపు, 10 న జాతర మహోత్సవం,,11 న పాలపూజ నిర్వచించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. ఈ ఆలయం చెన్నైకి చెందిన వెంకయ్య, వీరాస్వామి మొదిలియర్ కులస్తులు నిర్మించారు, వీరు రీత్యా నందలూరు కు రావడం జరిగింది, అమ్మ వారిని పూజించే అలవాటు ఉన్నందున్న ఇక్కడ శ్రీ ముత్తు మారమ్మ ఆలయం ను వంద సంవత్సరాలు ముందు వెంకయ్య , వీరాస్వామి మొదిలియార్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. వారు ఇక్కడే స్థిర నివాసం ఉండి అమ్మ వారిని పూజిస్తూ ఉండడం వల్ల ఈ ప్రాంతానికి అరవపల్లి పేరు కూడా రావడం జరిగిందని చరిత్ర ఉంది. వారి అనంతరం వీరాస్వామి కుమారుడు పొన్ను స్వామి మోదిలియార్ ఈ అరవపల్లి లో ఉన్న ముత్తు మార మ్మ ఆలయం ను అభివృద్ధి చేయడం ద్వారా ఆతి పవిత్రమైనదిగా స్థానిక ప్రజలు చెపుతుంటారు. గ్రామ దేవతగా కొలువై భక్తుల కోరికలు తీర్చే అమ్మగా ఇక్కడి ప్రజల నమ్మకం. ఈ అమ్మ వారికి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ జరుపుతుంటారు. అందులోభాగంగాఈమాసంలోజాతర మహోత్సవం ఏర్పాటు చేశారు. ఇక్కడ మూడు రోజుల పాటు ఒక పండుగ లా గ్రామంలో ఉండే ప్రజలు తమ బంధువులను పిలిచి కార్యక్రమంలో పాల్గొంటారు. మండల వాసులు కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా ముత్తు మారమ్మ జాతరకు రావడం విశేషం. మొదటి రోజుల నా అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుతో మొదలైన జాతర రెండవరోజు పొంగళ్ళు ,చల్లా , వంటి కార్యక్రమాన్ని , మూడవ రోజు పాలపూజనిర్వహించివచ్చినభక్తులకుఅన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంతో అట్టహాసంగా జాతర కార్యక్రమం ప్రతి సంవత్సరం గ్రామంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.



# వెలుగు సంస్థలో 104 ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



– చిన్నారులు,వృద్ధులకు వైద్యపరీక్షలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో ప్రభుత్వ సహకారంతో,మెడికల్ ఆఫీసర్ దివ్య 104 ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా వెలుగు చిన్నారులకు మరియు వృద్ధులకు ఉచిత వైద్య సేవలను అందించారు. ఈ క్యాంపు ద్వారా వెలుగు చిన్నారులకు,వృద్ధులకు రక్త పరీక్షలు, షుగర్,బీపీ పరీక్షలు,సాధారణ పరీక్షలు చేసి వారికీ అవసరమైన సలహాలను,సూచనలు తెలియజేసి మందులను అందజేశారు. రాయచోటి అన్నమయ్య జిల్లాల డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.లోకనాథం విచ్చే ఎన్టీఆర్ వైద్య సేవ వారు 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భవ కార్డు ద్వారా రేషన్ కార్డు ఉన్న వారికి దాదాపు 250 వ్యాధులకు 5 నుండి 10 లక్షల వరకు ఆరోగ్య ఇన్సూరెన్స్ చికిత్స అందుతుందని తెలిపారు.క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకుబెంగుళూరు,చెన్నైలో గల హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం సిఫారస్ చేస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.లోకనాథం,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య,డీఈఓఉషారాణి,ప్రవీణ్ 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటర్,సాయి గణేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,ఆశా వర్కర్లు,వెలుగు కార్యదర్శి ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,చిన్నారులు మరియు వృద్ధులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామంలో 3.50 కోట్లతో 33 /11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. దొడ్డిపల్లి గ్రామం కొత్తపేట దగ్గర నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ద్విచక్ర వాహనాలతో భారీగా ర్యాలీ నిర్వహించి, భాజా భజంత్రీలు, మేళ తాళాలు, బాణసంచాలు పేల్చి పూలవర్షం కురిపించి ఎమ్మెల్యేకు జనం నీరాజనం పలికారు. ఈ కార్యక్రమం టిడిపి దొడ్డిపల్లి ఇంచార్జ్ నారే సతీష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఇప్పటికే కలికిరి మండలం సి బర్నేపల్లి దగ్గర ఒకటి, పీలేరు మండలం గూడరేవుపల్లి దగ్గర మరొకటి, నేడు దొడ్డిపల్లిలో మూడవది వాల్మీకిపురం మండలం సాకిరేవుపల్లి దగ్గర మరో సబ్ స్టేషన్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఇవి కాకుండా గుర్రంకొండ మండలం పసలవాండ్ల పల్లి,కలకడ మండలం బాలయ్య గారి పల్లి దగ్గర మరో రెండు సబ్ స్టేషన్‌లు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల వినియోగదారులకు, వ్యవసాయానికి విద్యుత్ కొరత, సమస్యలు లేకుండా చూడటానికి 33 / 11 కెవి సబ్ స్టేషన్లు ప్రారంభించినట్లు ఆయన సూచించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



ఏడాదిలోపీలేరునియోజకవర్గంలోనాలుగుసబ్‌స్టేషన్‌లు ప్రారంభించడం జరిగిందని, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నియోజకవర్గానికి అన్ని విధాల అభివృద్ధిపథంలో నడిపించాలన్నదే తమ ధ్యేయమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకటొకటి నెరవేర్చిందని, ఆగస్టు 15న (శ్రీ శక్తి) పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించ నుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూటమినాయకులుకార్యకర్తలుఅనుబంధసంఘాలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో 24/7 రక్తదాన సేవ కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీకి చెందిన గర్భిణీ స్త్రీకి రక్తము అత్యవసరమని డాక్టర్స్ పేషెంట్ వారికి తెలియజేయగా వారు సొసైటీ చైర్మన్ వ్యవస్థాపకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ని సంప్రదించగా శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు ఫిరోజ్ అనే యువకుడు చే స్వచందముగా చేయించారు అదేవిధంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ 18 ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు ఉన్న వ్యక్తులు అందరూ రక్తదానంచేయొచ్చునిసూచించారు, రక్తదానం చేస్తే నీరసంగా ఉంటారనేది అపోహ మాత్రమేనని పేర్కొన్నారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఫిరోజ్‌కి పేషెంట్ వారి తరపున సొసైటీ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ రాయచోటి యువత ఇలియాజ్ సమీర్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డలకు ఎంతో శ్రేయస్కరం


– స్వాస్థ్య ఆసుపత్రి వైద్యుల సూచన



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని స్వాస్థ్య ఆసుపత్రి వైద్యుల తల్లులకు సూచించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని, స్థానిక నక్కలదిన్నె వద్ద గల స్వాస్థ్య హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో అవగాహనకార్యక్రమాలునిర్వహించ బడ్డాయి.ఈ సందర్భంగా పట్టణంలోని కుమారపురం, కురవంక అంగన్వాడీ కేంద్రా లలో వైద్యులు ప్రత్యేకంగా తల్లులతో సమావేశమై తల్లి పాల ప్రాముఖ్యత,పుష్టికర ఆహారం,శిశు ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై వివరంగాచర్చించారు.సుమారు 50 మందికి పైగా తల్లులు ఈ కార్యక్ర మంలో పాల్గొని తమ సందేహాలకు వైద్యుల సూచనల ద్వారా నివృత్తిచేసుకున్నారు.ఈకార్యక్రమంలో గాంధీపురంఇంచార్జ్‌తలారిరాధ,స్వాస్థ్య హాస్పిటల వైద్యులు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, అంగన్వాడీటీచర్లు,సహాయకులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి పాఠశాలకు స్పీకర్ వితరణ

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం,బ్రాహ్మణపల్లిపంచాయతీలోని బ్రాహ్మణ పల్లి మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు రాజంపేట వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ అరవ ఉమా మహేశ్వర్ కుమార్తె డాక్టర్ అరవ. ప్రణవి (ఫిజికల్ డైరెక్టర్ బోయినపల్లి) జన్మదిన సందర్భంగా స్పీకర్‌ను వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి. కృష్ణమూర్తి మాట్లాడుతూఅరవ.ఉమామహేశ్వర్ బ్రాహ్మణపల్లి పాఠశాలలోనే చదివి, అక్కడే టీచర్‌గా విధులు నిర్వహించడమే గాక తన కూతురు ప్రణవి కూడా అక్కడే చదివించి ఆమెను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా తీర్చి దిద్దడం గొప్ప విషయమని కొని యా డడం జరిగింది. ఈ విధంగా ఈ పాఠశాలలో చదివినటువంటిపూర్వవిద్యార్థులు పాఠశా లనుఈ విధంగాతీర్చిదిద్దడంచాలా అభినంద నీయమని ఉపాధ్యాయులువెంకటరమణ , సు బ్బ నరసమ్మ,సివిరమణ మూర్తిలు పేర్కొనడం జరిగింది. కార్యక్రమంలో అనిల్ తనగురువు గారని ఇప్పుడుతా మిద్దరంఒకే పాఠశాలలో విధులునిర్వహించడం తన అదృష్టమని దాత అయినటువంటిప్రణవిచెప్పడం జరిగింది.



# సింగిల్ విండో సీఈవో కరుణాకర్ రెడ్డి సేవలకు దక్కిన ప్రతిఫలం

– బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డుకి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం – ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సహకార సొసైటీలో 2024 – 25 ఏడాదికి సంబంధించి రైతులకు ఉత్తమ సేవలు అందించిన మదనపల్లె సింగిల్ విండో సీఈవో కరుణాకర్ రెడ్డికి తగిన ప్రతిఫలం లభించింది.రాష్ట్ర ప్రభుత్వం ఆయనను బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డుకి ఎంపిక చేసింది.ఈ నేపథ్యంలో బుధవారం మదనపల్లె సింగిల్ విండో కార్యాలయంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాక కార్యదర్శి రాటకొండ మధుబాబు,మదనపల్లె ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్య క్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా), రాటకొండ సోమశేఖర్,రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి,పెరవలి మధు,నాగేంద్ర, ప్రవీణ్ రాయల్,మహేష్,జగదీష్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ సహకార సొసైటీ ద్వారా రైతుల సంక్షేమానికి సీఈఓ కరుణాకర్ రెడ్డి విశేషమైన కృషి చేస్తున్నారన్నారు.సొసైటీ ద్వారా రైతులకు విరివిగా సబ్సిడీ రుణాలు అందించడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు.బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డుకు ఆయనను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి ,రైతులకు నిస్వార్ధమైన సేవలు అందించానన్నారు. మనం చేసే పనిలో నిబద్ధత,నిజాయితీ ఉంటే అవార్డులు వాటంతటవే వరిస్తాయని స్పష్టం చేశారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,రైతులకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా తనను సన్మానించిన టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# ప్రజల్లో ఆదానీ విద్యుత్ మీటర్ కలవరం




మాకొద్దు బాబోయ్ అని ప్రజల ఆవేదన – పోరాటాలతోనే సాధ్యం అంటున్న యోధులు

**చిట్వేలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖలో చిట్వేలి మండలంలో కలవరం పుట్టిస్తున్న ఆదానిమీటర్లు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వ పర శాఖలకు మీటర్లను అమర్చారు. అదే తనవుగా వ్యాపార స్తులకు అంటగట్టారు. చిన్నపాటి వ్యాపారస్తులు లబోదిబోమని మొత్తుకున్నా పట్టని ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఉన్నట్లు ప్రజలే అంటు న్నారు. వేలకు వేలు బిల్లులు వస్తుంటే టెక్నాలజీని చూడండి అంటూ ప్రచారాలు చేస్తున్నారు. వచ్చిన కరెంటు బిల్లును చూసి ప్రజలు బెబ్బేలు ఎత్తుతున్నారు. చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే చిన్న పరిశ్రమములు పెట్టుకునే జీవించే వారు సైతం ఎప్పుడూ లేని సమస్య తలపై పడిందని ఈ భారాన్ని మోయలేమని ఎన్నిసార్లు ఆ శాఖకు సంబంధించిన అధికారులను ఆశ్రయించిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు గుంపుమంటున్నాయి. మీటరు మార్చిన వారు ఎవరు కనపడరు ఓ కాంట్రాక్టర్ ద్వారా అమర్చి వెళ్ళిపోతారు. ఏమంటే టెక్నాలజీ మారిందని తప్పించుకుంటున్నారన్న ఆరోపణలు గొప్ప మంటున్నాయి. నిజానికి వస్తే పోరాటంతోనే ఈ మీటర్లను తిరిగి పంపించవచ్చని చిట్వేలి మండలంలో పోరాటానికి సిద్ధం కావాలని వామపక్షాలు ప్రజలకు పిలుపునిస్తున్నాయి. అదే జరిగితే ప్రతి పల్లెలోనూ ఉద్యమాలు ఆదానీ మీటర్ల పై జరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పలు రకాల సుంకాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు వీటన్నిటికీ కారణం అధిక ధరలు యూనిట్ పై వసూలు చేస్తున్నారన్న మాటలు గొప్ప మంటున్నాయి. చిట్వేలి మండల వ్యాప్తంగా జరిగే ఈ ఆదానే మీటర్ అరాచకం ఆపాలనిప్రజలుముక్తకంఠంతో చిట్వేలి మండలం లో బయటకు వచ్చి పోరాటం చేసే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు చెప్తున్నారు. వేలకు వేల రూపాయలు చెల్లించిన వారు లబోది బోమంటు న్నారు.ఎన్ని మార్లు మొరపెట్టుకున్న ఏమి పట్టనట్లు చేతులెత్తేసారని బాధ్యతలు వాపోతున్నారు. ఇకనైనా ఆదానీ మీటర్లు అమర్చేందుకు వచ్చిన వారిని మాకు వద్దని వెనక్కి పంపించండి లేదని అర్థం తిరిగితే వారిపై పోరాటానికి దిగండి అని వామపక్షాలుప్రజలకుపిలుపునిచ్చేపరిస్థితి నెల కొంది.వీటిపైవిద్యుత్‌శాఖ అధికారులు ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# తల్లి పాలే బిడ్డకు మొదటి టీకా



**సంబేపల్లి మేజర్‌న్యూస్** : పుట్టిన బిడ్డకు తల్లిపాలే మొదటి టీ కా అని ఆరు నెలల పాటు తల్లిపాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్న, జ్యోతి, ఆదిలక్ష్మి తెలిపారు. బుధవారం రేగడిగుంట వారి పల్లె అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలవారోత్సవంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులు బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. తల్లిపాలఆవశ్యకత పై తెలియజేశారు. తల్లిపాలతో పాటు బిడ్డకు ఆరు నెలల తర్వాత నుండి రెండు సంవత్సరాల పాటు సంబంధిత పౌష్టిక ఆహారం అందించడం వల్ల కలిగేప్రయోజనాలగురించితెలియజేశారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం పై అవగాహన



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు. బుధవారం సంబేపల్లి రైతు భరోసా కేంద్రంలో సమాచార హక్కుచట్టం సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం ప్రకారం సంబంధిత రికార్డుల ఆధారంగా సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. సమారచార చట్టంలో పొందుపరిచిన పలు అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. సమాజంలోజరుగుతున్నఅవినీతి అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రెడ్డి వెంకటరమణ గ్రామవ్యవసాయ శాఖ అధికారులు ప్రజలుపాల్గొన్నారు.

# పిల్లలను సన్మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులదే

– విద్యార్థులు తల్లిదండ్రులు,అధ్యాపకులు సూచనలు పాటించాలి – మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో పేరెంట్స్ మీట్




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ చదువు తున్న విద్యార్థులకు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ) విభాగం వారు బుధవారం పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సం దర్భంగా కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రామనాథన్, మోటి వేటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎడ్యుకేషనుపై ఆసక్తితో చదవాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఉన్న మమకారంతోపాటు వారిని సరైన బాటలో నడిచేలా చూసు కోవాలన్నారు.చెడు వ్యసనాలకు బానిసై ఎంతో మంది వారి జీవితాలను నాశనం చేసుకుంటునారు.ప్రతి ఒక్కరికీ తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది,కానీ వారిలో కొంతమంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యంవైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారన్నారు. కొందరైతే దీనికి కారణం లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పనికూడా చేయరని,లక్ష్యం గురించి ఆలోచిం చేవారు అవరోధాల దాటుకుంటూ, లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలని,తల్లిదండ్రుల ప్రోత్సాహంతోవిజయంవైపు సాగాలన్నారు.ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైన లొంగిపోకూడదు,కుంగిపోకూ దదని,ఆత్మవిశ్వా సంతో అవరోధాలపై ఆధిపత్యం సాధిం చగలిగితే విజయం తథ్య మన్నారు.మీ చదువులకు మీ తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో మీరు దృష్టిలో ఉంచుకొని విజయం వైపేవెళ్లాలన్నారు.అనంతరంకళాశాల విభాగాధి పతి డాక్టర్ పద్మ మాట్లాడుతూ కళాశాలలో చదివే ఇం టర్న్షిప్స్‌కు వెళ్లడంద్వారాప్రాక్టికల్‌నాలెడ్జి పొందవ చ్చని, దానిద్వారాఉద్యోగఅవకాశాలుకూడా పొంద వచ్చు న్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను సకాలంలో ఉప యోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్‌పద్మ,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# అమ్మపేరుతో మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని కాపాడుదాం

– మానవ జీవితం పచ్చదనంతో ముడిపడింది – మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : చెట్లు లేని కారణం గానే పర్యావరణ సమతుల్యత లోపిస్తోందని మాజీ ముఖ్య మంత్రి,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం మదనపల్లి మండలం,పొన్నూటి పాళ్యం,గ్రామ పంచా యతీ రామిరెడ్డిగారిపల్లి ముత్యాలమ్మ ఆలయం వద్ద బిజెపి అధిష్టానం పిలుపు మేరకు మదనపల్లె రూరల్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి,జిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులతో కలసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏదేని సందర్భంగా ఒక చెట్టు కొట్టివేస్తే అ స్థానం భర్తీ చేయడానకి వంద మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు అత్యధికంగా ఏర్పడుతున్నాయంటే పర్యావరణం హరిం చుకుపోవడమేనన్నారు.మానవ జీవితం పచ్చదనంతో ముడి పడిందని గుర్తు చేశారు. మనిషి ఆరోగ్యంగా జీవించడానికి ప్రతి ఒక్కరు తల్లి పేరుతో ఒక మొక్క నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని పిలుపునిచ్చారు. భూభాగంలో 35 శాతం పచ్చదనంతో అడవులు ఉండాలన్నారు.ప్రధాని మోడీ ప్రభుత్వం 11 ఏళ్లుగా దినదినాభివృద్ధి చెందుతుందో,ఆదే స్ఫూర్తితో నేడు మొక్కలు నాటితే అవి భావితరాలకు ఎంతో మేలు చేస్తాయన్నారు.నేడు విద్యార్థులకు బాల్యం నుండి మొక్కలు నాటి,వాటి సంరక్షణ,పర్యావరణం, కాలుష్య నియంత్రణపై అవగాహన పెంచేలా పాఠాలు బోధించాలని కోరారు.అనంతరం రూరల్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితానికి తల్లి ఎంత ముఖ్యమో చెట్టు కూడ అంతే ముఖ్యమన్నారు.ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్కనాటిపర్యావరణపరిరక్షణలోభాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,యల్లంపల్లి ప్రశాంత్,మూడే పిల్లస్వామి నాయక్, ఓసూరి కిరణ్ కుమార్,బొజ్జప్ప,ఆకుల కృష్ణమూర్తి,మఠం కిరణ్ కుమార్,సునీల్ రెడ్డి,కృష్ణప్ప, ఆనంద్ కుమార్ నాయుడు,పూల నాగరాజు,గోపాల్ రెడ్డి,కుమార్ రెడ్డి,విష్ణు చైతన్య,గంధర్వ రెడ్డి,బర్నేపల్లి రవికుమార్,వరదారెడ్డి నారద రెడ్డి,బండి ఆనంద్,డి.ఆర్.జగదీష్,జర్మన్ రాజు, భగవాన్,కోసూరి భవాని,శ్రీకాంత్,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ జోళపాళ్యం దేవేంద్ర (చిన్ని),న్యాయవాది బాలజ్యోతి, గిరిజ,జనసేన పార్టీ నుండి అడపా సురేంద్ర,దారం అనిత, మల్లిక,దారం హరిప్రసాద్,వాల్మీకి నాయకులు పులి శ్రీనివాసులు,సద్దల జయసింహా,పండు పెద్దఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఆగస్టు 11 జూనియర్ ఇంటర్ అడ్మిషన్లకు ఆఖరు తేది

– విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి – ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఉమా అమరేశ్వరి

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్** : వాల్మీకిపురంలోని పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025–26 విద్యాసంవ త్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.కృతిక శుక్లా జారీ చేసిన తాజా ఉత్తర్వుల మేరకు ఎంపీసీ, బైపీసీ,సీఈసీ,హెచ్ఇసి మరియు ఒకేషనల్ గ్రూపులైన ఎం.ఎల్.టీ,ఎం అండ్ ఏ ఎటికి ఆగస్టు 11వ తేదీ చివరి తేదీగా నిర్ణయించబడిందని,ఈ అవకాశాన్ని పదవ తరగతి పాసైన విద్యార్థులు తప్పక వినియోగిం చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఉమా అమరేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో అందిస్తున్న అత్యుత్తమ విద్య,సౌకర్యాలు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఉన్నాయన్నారు.విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్,రికార్డులు,పోటీ పరీక్షల మెటీరియల్ లభ్యమవుతాయన్నారు.ఐఎఫ్‌బీ ఆధారిత బోధన ప్రయో గాలు,ఆటస్థలం,గ్రంథాలయం వంటి సమగ్ర వసతులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని,మధ్యాహ్న భోజన పథకం కింద పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు.ప్రాక్టికల్ క్లాసులు, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం, ప్రతి వారం నిర్వహించే ఈఏపిసిఈటి, ఎన్ఈటి మాదిరి కాంపిటేటివ్ టెస్టులు విద్యార్థులకు అదనపు ప్రయోజనాలుగా నిలుస్తాయన్నారు. ఒకేషనల్ విద్యార్థులకు ఇంజనీరింగ్, వైద్య కోర్సులకు బ్రిడ్జ్ కోర్సులు కూడా నిర్వహిస్తున్నామన్నారు.తల్లిదండ్రుల అనుమతితో విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్‌సి, ఈఏజిఎల్ఇ కమిటీలలో చేరి నాయకత్వ లక్షణాలు,సేవా భావంపెంపొందించుకోవచ్చున్నారు. ప్రతి మూడు నెలలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల అభివృద్ధిని అంచనా వేయడానికై హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు.ఎన్ఇపీ 2020 నూతన విద్యా విధాన సూత్రాల ప్రకారం ఇంటర్ సిల బస్,పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులు కళాశాలకు విచ్చేసి అన్ని వసతులు పరిశీలించిన అనంతరమే తమ కళాశాల నందు చేర్చాలని సూచించారు



# వేంపల్లెలో అట్టహాసంగా సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – ఘనస్వాగతం పలికిన ఇంచార్జి బైగారి భారతి రాజానాయుడు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం వేంపల్లె పంచాయతీలో పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరు కాగా,పంచాయతీ ఇంచార్జ్ బైగారి భారతి రాజా నాయుడు దంపతుల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలి కారు. బళ్లారి డ్రమ్స్,బాణాసంచా పేలుస్తూ అడుగడు గునా మంగళ హారతులతో పెద్దఎత్తున మహిళలు స్థానిక ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకుంటూ,తమతోపాటే ఉన్న అధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని,కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపి పాలనలో రాష్ట్రంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల మొత్తాన్ని ఏడాదిలోపే కూటమి ప్రభుత్వం అందించి ప్రజలను ఆదుకుందని గుర్తు చేశారు,అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతిరైతుకు పెట్టుబడి సాయం అందించి రైతుల పక్షాన తెలుగుదేశం ఉంటుందని చాటి చెప్పారన్నారు.తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు చదువుకునేందుకు ఆర్థిక సాయం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు.వైసిపి దుష్ట పాలన నుంచి రక్షణ కల్పించి ప్రజాపాలన అందిస్తున్నారని కొనియా డారు.అనంతరం బైగారి భారతి రాజా నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.ముఖ్యంగా ఎమ్మెల్యే జహా నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపేట వేస్తున్నారన్నారు.అదేవిధంగా వేంపల్లి పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు.ఎమ్మెల్యే సహకారంతో మున్ముందు వేంపల్లె పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బైగారి సుబ్రహ్మణ్యం నాయుడు,బైగారి సుబ్బిరెడ్డి నాయుని,బైగారి సుధాకర్ నాయుడు,బైగారి కృష్ణమూర్తి నాయుడు,బైగారి జగన్నాథం (నాని),పసల రాజా,బైగారి నరేష్ నాయుడు బైగారి జయప్రకాష్ నాయుడు,జంగాలపల్లి శేఖర్,తుమ్మల తండా మునిస్వామి నాయక్,హరిజనవాడ నల్లప్ప,నరసింహులు,జొన్నలగడ్డ రామకృష్ణ,రమణ,బండకాడపల్లె భాస్కర్,కూకటమానుగడ్డ రమేష్,వేపమాను సరసమ్మ,బాలాజీ,రవి,జెసిబి వేణు, షంషీర్,చిప్పిలి చెంద్రాయుడు,రైస్ మిల్ శశి,జంగాల వెంకటరమణ,రఘుపతి నాయుడు,పసుపులేటి వినోద్ కుమార్,మార్పురి రమేష్,మార్పూరి నాగార్జున బాబు (గాంధీ),నవీన్ చౌదరి,చిప్పిలి గురునాథ యాదవ్,చెన్న రాయుడు,కంచర్లమల్లికార్జుననాయుడు,బిల్డర్ రామకృష్ణ, మాజీజెడ్పిటిసిరంగప్ప,బాలమాలిశేఖర్,కొత్తిండ్లు దొం స్వామినాయుడు,రఘుపతినాయుడు,శ్రీనివాస్ నాయుడు, స్నేహ మెడికల్స్ రమేష్ రెడ్డి,పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బ్రెస్ట్ ఫీడింగ్ డే




**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఎన్ఎస్ ఎస్విభాగం ఆధ్వర్యంలో బ్రెస్ట్ ఫీడింగ్ డే సందర్భంగా అన్నమయ్య జిల్లా తాళ్లపాక గ్రామంలో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన మహిళా విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.తల్లి పాల ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంగా, ప్రతి తల్లి కనీసం 6 నెలల పాటు తమ శిశువుకు తల్లి పాలను ఇవ్వాల్సిన అవసరాన్ని వారు వివరించారు. గ్రామస్తుల్లో మాతృపాల అవగాహన పెంపొందించడంలో ఇది పెద్ద పాత్ర పోషించింది.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం తరఫున తాజాగా ప్రసవించిన మహిళలకు బ్రెడ్ మరియు ఫలాలను పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంవైస్‌ఛాన్సలర్‌డా.ఈ.సాయిబాబా రెడ్డి మార్గదర్శకత్వం లో, ఎన్ ఎస్ ఎస ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. జనార్ధన్, విభాగీయ ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జుల, ఏఐటిఎస్ ప్రిన్సిపల్ డా. ఎస్.ఎం. వి. నారాయణ , హెచ్ అండ్ ఎస్ హెచ్ఓడీ డా. ఎల్. ఓబులపతి సమక్షంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించి, తాళ్లపాక గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప ఎన్నిక ప్రచారంలో యల్లటూరు శ్రీనివాసరాజు

### కూటమి బలపరిచిన అభ్యర్థి విజయం కోసం అందరం కృషిచేయాలి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నిక ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కూటమి అభ్యర్థి గెలుపులో ప్రతి నాయకుడు కార్యకర్త భాగస్వాములు కావాలని యల్లటూరు శ్రీనివాస రాజు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈనెల 12వ తేదీ జరగబోయే జెడ్పీటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి గారిని ఒంటిమిట్ట మండలంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాచపల్లెలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు తో మరియు కూటమి శ్రేణులు, స్థానిక ప్రజలతో కలిసి ఇంటి ఇంటికికరపత్రాలనుపంచుతూకూటమి ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ముఖ్య నాయకులు ,కార్యకర్తలు అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు తనిఖీ చేసిన ఎంపీడీవో



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం కోనయ్య పల్లి గ్రామపంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీడర్ ఛానల్ వర్క్ పనులను ఎంపీడీవో జయశ్రీ పరిశీలించారు. అలాగే పనిచేస్తున్న లబ్ధిదారులను జరుగుతున్న పనుల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీలో ఇంకా ఉపాధి జాబ్ కార్డు కలిగివున్న ప్రతి లబ్ధిదారుల పనులు కావాలంటే కల్పిస్తామని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు లబ్ధిదారులు పాల్గొన్నారు.వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన...పుల్లంపేట లో వాట్సాప్ గవర్నెన్స్ మీద ఎంపీడీవో జయశ్రీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామ సచివాలయ నికి వెళ్ళవలసిన అవసరం లేకుండా ప్రజల వారి యొక్క మొబైల్ లోనే వాట్సాప్ నందు అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని పరిష్కారం లభిస్తుందని గ్రామ మండల ప్రజలు ప్రతి ఒక్కరూ వాట్సఅప్ గవర్నెన్స్ ను వినియోగించుకోవాలని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు ఈ కార్యక్రమానికి ఎంఈఓ చక్రధర్ ఏవో శ్రీధర్ రెడ్డి ఏపీవో శ్రీనివాసరావు ఏ పి ఎం సుబ్బలక్ష్మి వీఆర్వో శ్రీనివాసులు సచివాల సిబ్బంది విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం

### ఏపీజీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి లక్ష్మి ప్రసాద్

**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్య నారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రాయచోటి హాస్పిటల్ కార్యాలయ ఆవరణంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగులకు రావలసిన పిఆర్సి అరియర్,డి. ఎ .అరియర్ వాటిని పట్టించుకోలేదు అలాగే 3 సంవత్సరాల సరెండర్ లీవ్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. ఉద్యోగులను పట్టించుకోని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు లక్ష్మి ప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడు కుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాది కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగులకు మండల కేంద్రం లో కాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జామచేసుకొని ఇటు అటు ప్రభుత్వ



బకాయిలు రెండు నెరవేరుతాయి అని రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు ఉద్యోగులతో చెప్పారు. దీనికిఅందరుముక్తకంఠంతో ఏకగ్రీవం తెలిపారు.సత్వరం ఉద్యోగులబకాయిలచెల్లింపునకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లాఉద్యోగులుకోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు డాక్టర్‌లక్ష్మీప్రసాద్, తాలూకా అధ్యక్షులు ఓ.సాయికుమార్, కార్యదర్శి సుజిత్ డాల్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రాజా మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులను చైతన్యవంతం చేస్తాం

### ఏపీజివైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు

**పీలేరు మేజర్‌న్యూస్:** ఈనెల 9వ తేదీ జరుగు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గిరిజన ప్రజానీకం సద్వినియోగం చేసుకొని గిరిజనుల యొక్క ఐక్యతను చాటాలని గిరిజనుల యొక్క హక్కులు చట్టాలపై అవగాహన పెంచుకొనిఅభివృద్ధికి కావలసిన అవగాహనపై ప్రపంచ ఆదివాసి దినోత్సవం అయినఆగస్టు9వతేదీన చర్చించి ఆదివాసులు పడుతున్నటువంటి ఇబ్బందులు సమస్యల పైన చర్చించి 9వ తేదీ జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీలేరు మండలం, అగ్రహార గ్రామం, ఆరంవారిపల్లి యానాది కాలనీలో పర్యటించిన ఏపీ జివై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజి వై ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రిపాటి లోకేష్, ఏపీజే వై ఎస్ ఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, రాసిమని శంకర, పులి మహేష్, పెద్దన్న, మహేశ్వరి, రాజమ్మ, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పురుషోత్తం, కోళ్ల ఫారంగురుఆరంవారిపల్లియానాదికాలనీ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



## పని అనుభవంలో ఛాత్రోపాధ్యాయులు

### - కళాత్మక విద్యకు నూతన దశ - బోధనలో కొత్తదనం, సృజనాత్మకత
### - డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఛాత్రోపాధ్యాయులు తమ పని అనుభవాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన బోధనోపకరణాలు, కళాత్మక వస్తువులు బోధనలో నూతనత్వానికి దోహదం చేస్తున్నాయని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం డైట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ఛాత్రోపాధ్యాయుల చేతుల్లో రూపుదిద్దుకున్న వివిధ రకాల బోధనోపకరణాలు, అలంకరణ సామగ్రిని ప్రదర్శించారు.ఈ సందర్భంగా మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ చాత్రోపాధ్యాయులు తమ పని అనుభవాన్ని కళాత్మక విద్యతో మిళితం చేసి రూపొందించిన ఈ వస్తువులు విద్యార్థుల బోధనలో కొత్తదనాన్ని తీసుకురావడమే కాకుండా, కఠినమైన పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. విద్యార్థుల్లో పాఠాల పట్ల ఆసక్తి కలిగించేందుకు, బోధనను జీవితాంతం గుర్తుండేలా చేసేందుకు ఉపాధ్యాయులు సృజనాత్మకతతో కూడిన పద్ధతులను ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఆయనఅన్నారు.ఇలాంటికార్యక్రమాలుఉపాధ్యాయశిక్షణలో భాగంగా మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలు, వాహనం పట్టివేత

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సానిపాయి రేంజ్ పరిధిలో ని సుండుపల్లి మండలం రాయవరం సెక్షన్ నందు సదికువంక చెక్ పోస్ట్ దగ్గర తనిఖీ చేస్తుండగా పది ఎర్రచందనం దుంగలను, వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు సానిపాయి రేంజ్ అధికారి వైసి రెడ్డి తెలిపారు. అనంతరం వాళ్లు తెలియజేస్తూ బుధవారం ఉదయం 7:00 సమయంలో వాహనాలను తనిఖీలు చూస్తున్న సమయంలో ఒక వాహనం వేగంగా వచ్చి బ్యారికె డ్ వేసిన విషయం గమనించిన డ్రైవర్ వాహనాన్ని సుండుపల్లి మార్గంలో అతివేగంగా వెళ్లడం గమనించిన అటవీశాఖ అధికారులు వెంబడించడంతో అటవీ సిబ్బందిని చూసి వాహనము నిలిపివేసి ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. 10 ఎర్రచందనం దుంగలను ఏపీ 05 బి కె 3477 నంబర్ గల వాహనాన్ని అదుపులో తీసుకున్నామని అలాగే పది ఎర్రచందనం దుంగల326కిలోలుఉన్నాయని వాటి విలువ సుమారు 6 లక్షల రూపాయలు ఉంటుందని రేంజ్ అధికారి వైసిరెడ్డి తెలిపారు. వాహనాల తనిఖీలలో రాయవరం డివైఆర్ఓ రమేష్ బాబు, సుండుపల్లి ఎఫ్ బి ఓ అంజనా స్వాతి, వానరాచ పల్లి ఎఫ్ బి ఓ గౌస బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విశ్వంలో సంస్థ శ్రేయస్సు - ఒక సంయుక్త బాధ్యత అనే అంశంపై సెమినార్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె రోడు లోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం సంస్థ శ్రేయస్సు – ఒక సంయుక్త బాధ్యత అనే అంశంపై ఒకరోజు సెమినార్‌ను డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అధ్యాపకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త,ప్రేరణాత్మక ప్రసంగకర్త డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరి ప్రధాన వక్తగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీటెక్ రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం వారి స్థూల శ్రేయస్సు దిశగా సూచనలు అందించారు.ఈ సెమినార్‌లో విద్యార్థుల వ్యక్తిగత మరియు విద్యా జీవన శైలిని మెరుగుపరచేందుకు అవసరమైన ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగింది.ఆరోగ్యకరమైన సంస్థ, వ్యక్తిగత శుభ్రత మరియు బాధ్యత,మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన,ఒత్తిడి మరియు భావోద్వేగ సంక్షేమం,ఏకాగ్రత మరియు దృష్టి, అనుశాసనము,విజయ రహస్యం,భావోద్వేగ మేధస్సు నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. డాక్టర్ చాముండేశ్వరి విద్యార్థులు,బోధన సిబ్బంది మరియు నిర్వహణాధికారులు కలిసి సంస్థలో పాజిటివ్ వాతావరణాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని బలంగా హైలైట్ చేశారు.ఆమె ప్రసంగం విద్యార్థులను ఆరోగ్యకరమైన జీవన శైలి దిశగా ప్రేరేపించింది,స్వయంగా బాధ్యత తీసుకోవడాన్ని ప్రోత్సహించింది మరియు వ్యక్తిగత–విద్యా సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని అందించింది.ఈ కార్యక్రమం అనంతరం సిఎస్సి హెచ్‌ఓడి డాక్టర్ వసంత సెల్వ కుమార్,ఏఐడీఎస్ హెచ్ ఓడి డాక్టర్ వి.హేమశ్రీ మరియు డాక్టర్ ఎస్.ఉషా,ప్రొఫెసర్ ఎంసీఏ విభాగాధ్యక్షురాలిచే డాక్టర్ చాముండేశ్వరికి ఘనసన్మాన కార్యక్రమం నిర్వహించారు. వీరందరూ తమ ప్రసంగాల్లో విద్యార్థుల శ్రేయస్సు విద్యా ప్రతిభకు ఆధార స్తంభంగా ఉండే విషయాన్ని పంచుకున్నారు.ఇలాంటి మంచి అలవాట్లను విద్యార్థులు అధ్యాపకులు మరియు నిర్వహణ అధికారులు అలవర్చుకుంటే సంస్థ వేగంగా అభివృద్ధి చెందగలదని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలియజేశారు.



# జిల్లా కలెక్టర్ ను కలిసిన రాజంపేట నూతన సబ్ కలెక్టర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాజంపేట సబ్ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా నియమింపబడిన హెచ్ ఎస్ భావన బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనని అభినందించి, రాజంపేట డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# అకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన ముక్కా సాయి వికాస్ రెడ్డి

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరుంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనంఅందించాలని మంగళవారం రైల్వేకోడూరు టీడీపీ ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తనయుడు, యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి సిబ్బందికి సూచించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా స్కూల్లో మంగళవారం మధ్యాహ్నం భోజన పథకాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, పిల్లలతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను గురించి తెలుసుకున్నారు.వారికి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన పాఠశాల సిబ్బందికి తెలిపారు.అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని స్కూళ్ల, హాస్టల్స్ ను సంబంధిత అధికారులు గాని, అధికార పార్టీ నాయకులు గాని, అభిమాన నాయకులు గాని తక్షణమే పరిశీలించాలని, పలు హాస్టల్స్ లో పిల్లలకు తగిన సదుపాయాలు కొరతగా ఉన్నాయని హాస్టల్ లోని పిల్లలు ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో ఉన్నారని హాస్టల్స్ పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.



# సీఎంరాచపలిలో పొలం పిలుస్తుంది



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు ( రెగ్యులర్ ), రైల్వే కోడూరు ఎస్ మణి ,ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని అర్హత కలిగిన ప్రతి రైతుకి లబ్ది పొందడానికి అన్ని చర్యలు తీసుకుంటున్ననట్లు తెలిపారు. ఎవరి కైనా ఏదయినా కారణం వల్ల పడకపోతే వాటిని సరి చేసుకొంటేవారికిఅమౌంట్‌పడుతుందని తెలిపారు. ప్రతి రైతు ప్రతి పంటలో సుష్మ పోషకాలను వాడితే మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులని దుక్కిలో మాత్రమే వేయాలని, పై పాటుగా వాడ రాదని తెలిపారు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఏరువులు వాడాలని సూచించారు. అంతరపంటలు వేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన పరిశోధన స్థానం, అనంతరాజుపేట సైంటిస్ట్ శ్రీ చంద్ర మోహన్ రెడ్డి, తెలిపారు. అరటి, బొప్పాయి, మామిడి పంటలకు అధిక దిగుబడులకి తీసుకొనవలసిన జాగ్రత్తలని తెలియ చేశారు. మండల వ్యవసాయ అధికారి, రైల్వే కోడూరు జి సుధాకర్ , ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదుని తప్పనిసరిగా చేసుకుంటేనే అన్ని పథకాలు వర్తిస్తాయని తెలిపారు.సీఎం రాచపల్లి సర్పంచి రవి కుమార్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అధికారుల సూచనలు పాటించి మంచి దిగుబడులు పొందాలని కోరారు.. ఈ కార్యక్రమం లో ఇంక నీటి సంఘము అధ్యక్షులు శ్రీ ధర్మయ్య, సురేష్ కుమార్ రాజు, యుహెచ్ఎలక్ష్మి ,నారాయణ, ఆత్మ బిటియం శ్రీ బాల సుబ్రహ్మణ్యం, గ్రామ రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వెంకటాద్రి, కళ్యాణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులనుఉద్దేశించిపలువురునాయకులు మాట్లాడారు.ప్రభుత్వంఅందిస్తున్నసూచనలు అందజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ముసక్కాయపల్లె గ్రామంలో సీఎంఆర్ఎఫ్ అందజేత



**రాజంపేట, మేజర్ న్యూస్ :** ఆపత్కాలంలో అవసరమైన వారికి అండగా నిలిచేలా, ముఖ్యమంత్రి సహాయనిధి రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) దగ్గుపాటి పురందరేశ్వరి సహకారంతో చింతపల్లి భారతికిఆర్థికసహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది. ఈ సహాయం బాధిత కుటుంబానికి ఎంతో ఉపశమనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ , బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బీజేపీ మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ పిండిబోయిన కృష్ణ యాదవ్, మైనార్టీ మోచర రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్‌రహ్మద్, సీనియర్ నాయకురాలు కొండూరు ప్రభావతమ్మ, జిల్లా ఎస్సీ మోర్చ మోగరాజు రామనయ్య, భూత అధ్యక్షురాలు శంకరమ్మ, జనసేన నాయకులు శ్రీనివాస్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకురాలు అనసూయమ్మ,వి.వి. రమణ గారు సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ హాజరై, ఆయా నాయకులు మాటల ద్వారా తమ ఆశీస్సులు తెలియజేశారు.సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరులో స్థానిక బీజేపీ నాయకులు మరియు అధికారులుసమర్థంగాకృషిచేయడంతో, అవసరమైనవారికిసకాలంలోసహాయం అందడం సాధ్యపడిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు మరియు ప్రభుత్వానికి, పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# రాజంపేట సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హెచ్‌ఎస్ భావన



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట సబ్ కలెక్టర్‌గా హెచ్ ఎస్ భావన బుధవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్న వై కోమ్ నిధియాదేవినిప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఢిల్లీలో సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్నటువంటి హెచ్ ఎస్ భావన బదిలీపై ఇక్కడికి వచ్చి బుధవారం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, డివిజన్లోని పలువురు రెవెన్యూ అధికారులు, తాసిల్దార్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనకు పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెండింగ్ అరియర్స్ అడిగితే ఉగాదికి ముడి పెట్టడం ఏమిటి.?

**9వ తేదినన మున్సిపల్ కార్మికుల టూల్ డౌన్ సమ్మె - యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి ఎస్టియు భవన్ నందు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముబారక్ అధ్యక్షతన బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ లైన్ క్యాష్మెంట్,6డిఏలు,రిటైర్డ్ కార్మికుల గ్రాట్యూటీ విడుదల చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు ఆందోళనలు చేసి తెలియజేస్తున్న పట్టించుకోవడం లేదని,ఆగస్టు మాసంలో సమ్మెకు వెళ్తామని సమ్మె నోటీస్ ఇచ్చి దసల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు పెండింగ్లో ఉన్న అరియర్స్ ను ఉగాది నాటికి చెల్లిస్తామని చెప్పడం దాటవేత ధోరణి తప్ప చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. మున్సిపల్ రంగం లో ఔట్ సోర్సింగ్ విధానంలో పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలను చెల్లించి వీరి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించాలని గత ప్రభుత్వంలో జరిపిన పోరాటాలను ఈ కూటమి ప్రభుత్వం ఏటువంటి ఆంక్షలు లేకుండా అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రకటనల మీద ప్రకటనలు కురిపించి నేడు ఉద్యోగ కార్మిక సంఘాలకు కనిపించకుండానే పర్యటనలు చేస్తున్నారన్నారు. ఈ దశలో నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్మిక ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలుజరిగాయన్నారు. ఈరౌండ్ టేబుల్ సమావేశం నుంచి రేపు ఆగస్టు 9న మున్సిపల్ కార్మికుల టూల్ డౌన్ సమ్మెనుచేపడతామని అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించ కుంటే ఈ రోగాల సీజనులో మున్సిపల్ సమ్మెను జరిపి తీరుతామని హెచ్చరించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ ధరలను నియంత్రించాలని కూటమి ప్రభుత్వం వేతనాలు పెంచలేని ఈ కూటమి ప్రభుత్వం 12వ పిఆర్సిని ప్రకటించకుండా మధ్యంతర భృతి చెల్లింపుపై ఏది తేల్చకుండా ఉద్యోగ కార్మికుల కడుపు కొడుతోం దన్నారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ మున్సిపల్ శాఖ అంటే కేవలం భూసేకరణే అంటూ పర్యటనలకే పరిమితమై నేల విడిచి సాము చేస్తున్నారన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ హుస్సేన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తీవ్రమైన అన్యాయాన్ని నివారించాల్సిన కూటమి ప్రభుత్వం కప్పదాటు చర్యలు చేపట్టడం ఉద్యోగ కార్మికులను రెచ్చగొట్టడం వంటిదేనన్నారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సాయికుమార్,ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గంగులప్ప,ఏపీ సివిల్ సప్లై గౌడన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కుమార్,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముభారక్,మదనపల్లి పట్టణకార్యదర్శి తిరుమల,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి మున్సిపాలిటీ అధ్యక్ష,కార్యదర్శిలు మస్తాన్,చలపతి నాయుడు,సహయ కార్యదర్శి దేవా,రాదా, చంద్ర, నర్సింహులు,వెంకటరమణ,భాస్కర్లు పాల్గొన్నారు.

# మీ భద్రత మీ చేతుల్లోనే

**ప్రజలు డిజిటల్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలి - ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకండి - జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అదే వేగంతో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని బ్యాంక్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, ఫేక్ లింకులు, యూపీఐ మోసాలు మొదలైనవి సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకుంటూ సైబర్ నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లా ప్రజలకు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మీ ఓటీపీ లు, బ్యాంక్ వివరాలుఎవరికీచెప్పవద్దు అన్నారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఫోన్‌కి వచ్చిన అజ్ఞాత వ్యక్తులమెసేజ్‌లు,కాల్స్‌కు స్పందించ˘వద్దుఅన్నారు.



సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకండి అని పిలుపునిచ్చారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలన్నారు. జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి : ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలని , డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని మీ భద్రత మీ చేతిలోనే ఉంటుందని ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండాలని, అనుమానం వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ సెల్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ప్రజలను డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురిచేయడానికిప్రయత్నించినట్లయితే ఆ పరిస్థితుల లో ప్రజలు సైబర్ సెల్ పోలీసులను ఆశ్రయించాలని, ముందు జాగ్రత్త చర్యలతో అటువంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి అవగాహన పొందాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు.